www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 62 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25,సోమవారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 62 | Rangareddy | Editor : Yela Purushotham | 25,Monday,May,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బీసీ గురుకుల జూనియర్, డిగ్రీ కాలేజీ సీట్ల తొలి దశ ఫలితాల విడుదల

హైదరాబాద్, 24 మే (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యా సంస్థ (ఎం.జే.పీ.టి.బీ.సీ.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్) ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన జూనియర్ ఇంటర్మీడియట్ (ఆర్.జే.సీ), డిగ్రీ కాలేజీ అడ్మిషన్ల తొలి దశ ఫలితాలను సంస్థ కార్యదర్శి బడుగు సైదులు విడుదల చేశారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ సీట్ల కేటాయింపు వివరాలను .జే.పీ.టి.బీ.సీ.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ అధికారిక వెబ్‌సైట్ (https://mjptbcwreis.telangana.gov.in) ,ఇంటర్ అడ్మిషన్స్ పోర్టల్ (https://mjptbcadmissions.org/MJP-Inter, ద్వారా పరిశీలించుకోవచ్చని తెలిపారు.డిగ్రీ కాలేజీ అడ్మిషన్ల ఫలితాలను ఎం.జే.పీ డిగ్రీ అడ్మిషన్స్ పోర్టల్ (https://mjptbcadmissions.org/MJP-Degreeలో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా పదో తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలు సిద్ధం చేసుకొని ఈ నెల 25 నుంచి 30 వరకు సంబంధిత కాలేజీల్లో రిపోర్ట్ చేసి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 040-23328266 నంబర్‌లో సంప్రదించాలని కార్యదర్శి తెలిపారు.

## తమిళనాడు మంత్రిగా నియమితులైన పి.విశ్వనాథన్‌కు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు




హైదరాబాద్, 24 మే (నగర నిజం) : తమిళనాడు ప్రభుత్వంలో ఇటీవల మంత్రిగా నియమితులైన పి. విశ్వనాథన్ తెలంగాణ ముఖ్యమంత్రి A. Revanth Reddyను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పి. విశ్వనాథన్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన తన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## తమిళనాడు మంత్రి విశ్వనాథన్‌కు మంత్రి సీతక్క సాదర స్వాగతం



హైదరాబాద్, 24 మే (నగర నిజం) :ప్రజా భవన్‌లో తెలంగాణ మంత్రి సీతక్కను తమిళనాడు మంత్రి పి. విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. అనంతరం తన నివాసానికి చేరుకున్న విశ్వనాథన్‌కు మంత్రి సీతక్క సాదర స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన తమిళనాడు మంత్రి పి. విశ్వనాథన్



హైదరాబాద్, 24 మే (నగర నిజం) : తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి పి. విశ్వనాథన్ ఆదివారం తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి మంత్రి పొంగులేటిని సత్కరించారు.అనంతరం వెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికై తమిళనాడు కేబినెట్‌లో చోటు దక్కించుకున్న పి. విశ్వనాథన్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువా, మొక్క అందించి ఘనంగా అభినందించారు. ఇరు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఈ సందర్భంగా వారు చర్చించినట్లు సమాచారం.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



హైదరాబాద్, 24 మే (నగర నిజం) :రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.

# రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కేబినెట్ ఆమోదం



హైదరాబాద్, 24, మే (నగర నిజం) : రాష్ట్రంలో రెండో విడత కింద 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను కేటాయించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి A. Revanth Reddy అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు కీలక అంశాలకు ఆమోదం లభించింది.జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలోని 24 శాసనసభ నియోజకవర్గాల్లో మరో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇంటి స్థలం లేని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల్లోనే స్థలాలు గుర్తించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న 15 వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రులు Ponguleti Srinivasa Reddy, Adluri Laxman Kumar, Vakiti Srihari మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం 1000 కోట్ల రూపాయలు కేటాయించింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్డీఎస్ఎస్‌లో చేరేందుకు తెలంగాణ డిస్కంలు సిద్ధం చేసిన ప్రతిపాదనలకు కూడా ఆమోదం తెలిపింది.పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూసేకరణ, పునరావాసం, మౌలిక వసతుల కల్పనకు 587 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. రాష్ట్రంలోని అన్ని డీసీఎంఎస్‌లను మార్క్‌ఫెడ్‌లో, రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను హాకాలో విలీనం చేయాలని తీర్మానించింది.2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోని టాప్-5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టే లక్ష్యంతో నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు, 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో పాలసీ రూపొందించినట్టు వెల్లడించింది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంతో పాటు పరిశోధన, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో యువతకు అవకాశాలు కల్పించేలా పాలసీలో మార్పులు తీసుకురానున్నట్టు తెలిపింది.

## ఇం‘ధన’ భారం !

### పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
### సామాన్యుడి జేబుకు చిల్లు
### రవాణా రంగంపై తీవ్ర ప్రభావం

హైదరాబాద్, 24, మే (నగర నిజం) : ఇంధన ధరలకు రెక్కలొచ్చాయి. ఇప్పటికే గ్యాస్ ధర మండగా తాజాగా పెట్రోల్, డీజిల్ వంతయింది. ఆయిల్ కంపెనీలు లీటరుపై ఏకంగా రూ.3 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. శుక్రవారం ఉదయం నుంచే అమల్లోకి రావడంతో బంకులకు వెళ్లిన వాహనదారులు షాక్ కు గురయ్యారు. ఈ పెంపుతో జిల్లాపై రోజుకు రూ.8 లక్షల భారం పడనుంది. అలాగే ఈ ప్రభావం నిత్యావసరాల ధరలపై చూపే అవకాశమున్నట్లుగా తెలుస్తోంది.

**రోజుకు రూ.8 లక్షల భారం..**

జిల్లా వ్యాప్తంగా వివిధ ఆయిల్ కంపెనీలకు సంబంధించి 70కి పైగా బంకులు నిర్వహిస్తున్నారు. వీటి ద్వారా రోజుకు 70 వేల నుంచి 80 వేల లీటర్ల పెట్రోల్ వినియోగమవుతుంది. లీటర్ పెట్రోపై రూ.3 పెంచినప్పటికీ జిల్లాకు వచ్చేసరికి మరో 39 పైసలు అదనంగా పెరిగాయి. ఈ లెక్కన వాహనదారులపై పెట్రోల్ అదనపు భారం రోజుకు సుమారు రూ.3 లక్షల వరకు పడుతుంది.నెలవారీగా పరిశీలిస్తే రూ.70 లక్షలుపైనే. ఇక డీజిల్ రేటు జిల్లాలో లీటర్కు రూ.3.26 పైసలు పెరగగా... రోజుకు 1.50 లక్షల నుంచి 1.70 లక్షల లీటర్లు వినియోగమవుతుంది. ఈ లెక్కన వాహనదారులపై రూ.4.89 లక్షల భారం పడుతుంది. నెలవారీగా పరిశీలిస్తే అదనపు భారం రూ.1.46కోట్లకు పైనే ఉండనుంది. ఇది రవాణారంగంతో పాటు నిత్యావసరాల ధరలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది.

**పేదలపై పెను భారం..**

ఇంధన ధరల పెంపుతో వాహనదారులపైనే కాకుండా పాలు, కూరగాయలు, నిత్యావసర సరు కుల ధరలపై ప్రభావం పడే అవకాశమున్నట్లుగా తెలుస్తోంది. రవాణా చార్జీలు సైతం పెరగనున్నాయి. ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారనుంది.

**బతుకుడు కష్టమే..**

పెట్రోల్ ధరలు పెరగడంతో సామాన్యుడి బతుకు భారంగా మారింది. రైతులు తాము పండించిన కూరగాయలను జిల్లా కేంద్రంలోని రైతు బజార్కు తీసుకువెళ్ళడానికి రోజుకు పెట్రోల్ ఖర్చు పెరిగిపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు పెట్రోల్ ధర పెరగడంతో బతుకు భారంగా మారుతుందని వాపోతున్నారు.

**లారీ యజమానులకు ఇబ్బందులే..**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఇప్పటికిప్పుడు ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెంచే అవకాశం లేదు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు పాత ధరకే లారీలను తీసుకెళుతారు. దీంతో వాహన యజమానులకు ఇబ్బందులు తప్పవు.

నగరనిజం

25 సోమవారం, మే 2026

# పోచమ్మ కుంట చెరువుకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేదు ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారు?

- కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ విచార్ విభాగం

**కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి.**



**నాదర్గుల్ డివిజన్ మే 24 (నగర నిజం) :** మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోనల్ బడంగ్పేట్ సర్కిల్లోని నాదర్గుల్ డివిజన్ అల్మాస్గూడలో పోచమ్మ కుంట చెరువును కాలనీల ప్రజలతో కలిసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ కుంట చెరువు విద్యుత్ లైట్లు, డ్రైనేజీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకుండా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హడావుడిగా ప్రారంభించడం కాలనీల ప్రజలను మభ్యపెట్టడమే ఇదంతా జిహెచ్ఎంసి ఎన్నికల స్టంటేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ చెరువులోనికి పలు కాలనీల నుండి డ్రైనేజీ నీరు కలవడం ద్వారా తీవ్ర దుర్వాసన వస్తుందని ఇక్కడ వాకింగ్ కి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంత్రిగా ఉన్న సబితా రెడ్డి ఎస్ ఎన్ డి పి నాల ద్వారా కోమటికుంట, పోచమ్మ కుంట ట్రంక్ లైన్ ద్వారా మీర్పేట పెద్ద చెరువులోకి డ్రైనేజీ నీరు పోతుంది అని కాలనీల ప్రజలకు చెప్పిన హామీలు ఏమయ్యాయి? మీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి చెరువు మీద అవినీతి జరిగిందని మేము ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు లెటర్ ద్వారా తెలియజేశాం ఇప్పటికైనా ఈ చెరువుల మీద అవినీతి ఉందని ముఖ్యమంత్రి గారికి లెటర్ ఇవ్వాలి అని సబితా ఇంద్రారెడ్డిని కోరారు. పోచమ్మ కుంట చెరువుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేసుకుంటామని ఈ చెరువు గురించి ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. మీర్పేట్ మున్సిపాలిటీలో గత మీ ప్రభుత్వ హయాంలో ఇంటి పనులు అధికంగా ఉన్నాయని మా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నోసార్లు ధర్నా చేశామని ఆయన మీకు చీమకుట్టినట్టుగా అనిపించలేదని మీర్పేట్ ప్రజల మీద పన్నుల భారం మీ ఆయాయంలో జరిగిందేనని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఉండి మీరు మంత్రిగారు నియోజవర్గానికి వస్తే మీరు రారు నియోజకవర్గంలో మంత్రిగారి ద్వారా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుగుతుంటే మీకు సంబంధం లేనట్లుగా వ్యవహరించడం పద్ధతి కాదని అందుకే మేము నియోజకవర్గం అభివృద్ధి మా వంతు తోడ్పాటు అందిస్తామని మాది ప్రజా పాలన ఆయన తెలిపారు.





# కర్ణాటకపై సీఎం విజయ్ చూపు..

- బెంగళూరు మున్సిపల్ ఎన్నికల్లో 'టీవీకే' పోటీకి సిద్ధం?
- త్వరలో బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు
- బెంగళూరులో నివసిస్తున్న లక్షలాది మంది తమిళులు
- కర్ణాటకలో జెండా పాతాలనుకుంటున్న విజయ్



**హైదరాబాద్,నగర నిజం:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి అధికార పగ్గాలు చేపట్టిన నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన పార్టీ టీవీకే విస్తరణలో భాగంగా ఆయన కర్ణాటక రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా, త్వరలో జరగబోయే బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ (దీదీపీ) ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా కర్ణాటకలో పార్టీ జెండా పాతాలని విజయ్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐటీ హబ్ బెంగళూరు నగరంలో స్థానిక కన్నడిగులతో పాటు లక్షలాది మంది తమిళ ప్రజలు దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అంతేకాకుండా, నటుడిగా విజయ్‌కు కర్ణాటక వ్యాప్తంగా, ముఖ్యంగా బెంగళూరులో భారీ సంఖ్యలో అభిమాన సంఘాలు, బలమైన ఫాలోయింగ్ ఉంది. ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో టీవీకే సాధించిన చారిత్రాత్మక విజయాన్ని బెంగళూరులోని విజయ్ అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకుని తమ మద్దతును చాటుకున్నారు. ఈ సానుకూలతలను ఓట్లుగా మార్చుకుని, అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని టీవీకే అధిష్ఠానం భావిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. కర్ణాటక రాజకీయాల్లోకి టీవీకే ఎంట్రీ ఇస్తుందనే వార్తలు బెంగళూరు రాజకీయ వర్గాల్లో ఇప్పుడే ప్రకంపనలు సృష్టిస్తున్నప్పటికీ... దీనిపై విజయ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పార్టీని ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించే వ్యూహంలో భాగంగానే ఈ ముందడుగు ఉండబోతోందని, త్వరలోనే బెంగళూరు ఎన్నికల పోటీపై టీవీకే స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## ఆర్టీసీ ప్రయాణీకులకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమం



**మేడ్చల్ మే 24 (నగర నిజం):** ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించేందుకు ప్రత్యేకంగా "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ డిపో మేనేజర్ పరిమళ తెలిపారు. ఈ కార్యక్రమం తేదీ: 25.05.2026 (సోమవారం) రోజున మధ్యాహ్నం 12:00 గంటల నుండి 1:00 గంటల వరకు మేడ్చల్ డిపోలో నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ప్రయాణీకులు తమ సూచనలు, సమస్యలు మరియు అభిప్రాయాలను నేరుగా డిపో మేనేజర్‌కు తెలియజేయవచ్చని తెలిపారు. ప్రయాణీకులు పై పేర్కొన్న సమయానికి ఫోన్ నంబర్ 9959226152 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయాలని డిపో మేనేజర్ పరిమళ కోరారు. ఆర్టీసీ సేవల మెరుగుదలకు ప్రయాణీకుల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు





**ఎల్బీనగర్, మే 24 (నగర నిజం):** గౌలిపుర డివిజన్‌లో హైదరాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ కొండా నళిని గౌడ్ తన నివాసంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు సయ్యద్ ఖలీద్ సైఫుల్లా, యాకుత్పురా ఇంచార్జ్ రవి రాజన్న, టీపీసీసీ జనరల్ సెక్రటరీ అల్లం భాస్కర్, టీపీసీసీ సెక్రటరీ కృష్ణ కుమార్, యాకుత్పురా డివిజన్ అధ్యక్షులు, డీసీసీ అబ్జర్వర్లు మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కొండా నళిని గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

- ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి
- జగన్ తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్

**హైదరాబాద్,నగర నిజం:** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు... జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు.

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

- జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం
- రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల



**హైదరాబాద్,నగర నిజం:** తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ. 1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ. 1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ. 4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ. 5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# బండి ఫ్యూచర్ ఏంటీ...



**హైదరాబాద్,నగర నిజం:** తెలంగాణ బీజేపీలో ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్న బండి సంజయ్ కుమార్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. అమిత్ షా , మోదీల నమ్మకస్తుడిగా, హిందుత్వవాదాన్ని బలంగా వినిపించే నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, ఇటీవలి కొన్ని పరిణామాలు ఆయన ప్రమోషన్‌కు అడ్డంకిగా మారుతాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మోదీ3.0 క్యాబినెట్‌లో ప్రస్తుతం సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు త్వరలో జరగబోయే విస్తరణలో కేబినెట్ ర్యాంక్ దక్కుతుందనే ప్రచారం ఒకవైపు సాగుతోంది. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకుఆయన వేసిన పునాదులు, క్షేత్రస్థాయి కార్యకర్తల్లో ఆయనకున్న క్రేజ్ దీనికి ప్రధాన కారణాలు. అయితే, ఈ సమీకరణాల్లో ఆయన కుమారుడికి సంబంధించిన కేసు పరిణామాలు హైకమాండ్ నిర్ణయంపైప్రభావం చూపుతాయా అన్నది అసలు ప్రశ్న. ఒకవేళ ఆయనకు ప్రమోషన్ ఇస్తే, పార్టీ క్రమశిక్షణ కంటే విన్నింగ్ హార్స్ కే ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో బలమైనమున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడం బండి సంజయ్‌కు ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్. రాష్ట్రంలో బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. కిషన్ రెడ్డి, ఈటలరాజేందర్ వంటి నేతలతో బ్యాలెన్స్ చేయాలంటే, బండి సంజయ్‌ను కేంద్రంలో కీలకమైన పదవిలో ఉంచడం ఢిల్లీ పెద్దలకు అనివార్యం. కేవలం పనితీరునే 2028లో జరగబోయే అసెంబ్లీఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ హైకమాండ్ ఆయనను పక్కన పెట్టే సాహసం చేయకపోవచ్చు. బండి సంజయ్ కుమారుడు పోక్సో కేసులో ఇరుక్కోవడం ఆయనకు సమస్యగా మారింది. బీజేపీఎప్పుడూ వారసత్వ రాజకీయాలకు , అక్రమాలకు వ్యతిరేకమని చెబుతుంటుంది. ఈ వివాదం సమయంలో ఆయనకు కేబినెట్ ర్యాంక్ ఇస్తే, ఆరోపణలు ఉన్న కుటుంబ సభ్యుల పట్ల పార్టీ మెతక వైఖరిఅవలంబిస్తోందనే సంకేతాలు వెళ్తాయి. ఒకవేళ ఇదే కారణంతో ఆయనను తప్పిస్తే లేదా ఉన్న పదవిలోనే ఉంచితే మాత్రం, అది సంజయ్ రాజకీయ ప్రస్థానానికి ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదే అని విశ్లేషకులుభావిస్తున్నారు. ఒకప్పుడు తెలంగాణ బీజేపీ అంటే బండి సంజయ్ అన్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు ఈటల రాజేందర్ జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతున్నారు, రఘునందన్ రావు వంటి వారు కూడారేసులో ఉన్నారు. ఈ క్రమంలో తన ఉనికిని కాపాడుకోవడానికి సంజయ్ తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. పార్టీపై ఎంతో నమ్మకంగా ఉన్నానని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అదిష్టానం ఏ బాధ్యత ఇచ్చినాచేస్తానని ఆయన చెబుతున్నప్పటికీ, లోపల మాత్రం ప్రమోషన్ కోసం గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో కేబినెట్ మంత్రులుగా ఉండేవారికి కేవలం దూకుడు మాత్రమేకాదు, పరిపాలనా దక్షత కూడా ఉండాలని అధిష్టానం భావిస్తోంది. బండి సంజయ్ కేవలం హిందుత్వ ఫేస్ గానే మిగిలిపోతారా లేక అడ్మినిస్ట్రేటర్ గా గుర్తింపు తెచ్చుకుంటారా అనే దానిపైనే ఆయనపదోన్నతి ఆధారపడి ఉంటుంది. బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక సంధి కాలంలో ఉంది. సామాజిక సమీకరణాలు ఆయనను కాపాడుతాయా లేక వివాదాలు ఆయన వేగాన్ని తగ్గిస్తాయా అన్నది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, తెలంగాణలో బీజేపీ దూకుడు తగ్గకూడదంటే బండి సంజయ్ వంటి మాస్ లీడర్ కేంద్రంలో కీలక పాత్రలో ఉండటం పార్టీకి అవసరమేనని క్యాడర్ నమ్ముతోంది.

నగరనిజం

25 సోమవారం, మే 2026

# పేకాట రాయుళ్లకు అడ్డాగా మారిన బట్టర్ ఫ్లై ఫామ్ హౌస్






- 9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్
- 35 వేల నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- నిందితులపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన సీఐ నరేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 24 (నగరనిజం ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని హమీదుల్లా నగర్ లో నిర్మించిన బట్టర్ ఫ్లై ఫామ్ హౌస్ పేకాట రాయుళ్లకు మారిందా....? ఫామ్ హౌస్ ముసుగులో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నారా...? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఫామ్ హౌస్ ముసుగులో రెచ్చిపోతున్న పేకాట రాయుళ్లు..... చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తూ అడ్డంగా దొరికిపోయారు. ఈ మేరకు తొమ్మిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన శంషాబాద్ పోలీసులు... వారి వద్ద నుండి 35 వేల నగదు తో పాటు 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..... గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని హమీదుల్లా నగర్ వద్ద కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు బట్టర్ ఫ్లై పేరుతో ఫామ్ హౌస్ నిర్మించారు. అయితే బటర్ ఫామ్ హౌస్ లో గత కొన్ని రోజులుగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి బట్టర్ ఫ్లై ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించిన శంషాబాద్ పోలీసులు... ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. పట్టుబడ్డ వారిలో హైదరాబాద్ ఛత్రినాక వాసి పూజారి శ్రవణ్ కుమార్ (36), గౌలి పురాలోని లాల్ దర్వాజాకు చెందిన కౌడి రాకేష్ (24), గ్యార పురుషోత్తం (30), కారాగారా సాగర్ కుమార్ (36), వెల్దురి సాయికుమార్ (34), కటకం సాయికుమార్ (37), యంజాల భరత్ కుమార్ (36), మెరుగు బలరాం ఆనంద్ (36),ఆలే రమేష్ (40) ఉన్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు నిందితుల వద్ద నుండి 35వేల నగదు తో పాటు 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు నిందితులపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

# ఘనంగా శ్రీ రుక్మిణీ సత్యభామ వేణుగోపాల స్వామి ఉత్సవాలు



**ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) :** శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవ మహోత్సవానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రైతూబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటీ లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానిక నాయకులతో కలిసి స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... శ్రీ రుక్మిణీ సత్యభామ వేణుగోపాల స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. శ్రీ రుక్మిణీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం కార్యనిర్వాహకులు, స్థానిక నాయకులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, వంగేటీ లక్ష్మారెడ్డి, తదితరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కళ్యాణ్ నాయక్, కొంద్రు మల్లేశ్, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి, కొంద్రు శ్రీనివాస్, మర్రి సంపతీశ్వర్ రెడ్డి, ఐలయ్య, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాల తోటలో స్నేహగీతం.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రాయికల్ మే 24 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర విభాగానికి చెందిన 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల అనంతరం ఆదివారం శివాజీ రెడ్డి గార్డెన్స్‌లో ఆత్మీయంగా కలుసుకున్నారు. చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు టి. అనంత గిరిధర్, గాజెంగి వెంకటయ్య, పొన్నం రమేష్, కామని లక్ష్మయ్య, చెరుకు మహేశ్వర శర్మ, కన్నవేని మల్లారెడ్డి, లక్కాడి రాజారెడ్డి, రంగోజి శ్రీనివాస్, జగదీశ్వర్, ఉమారాణి లను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 2005-06 బ్యాచ్ తరపున చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఇరవై సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులు సమాజంలో గౌరవప్రదమైన స్థాయికి ఎదగడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లె రమేష్, అబ్దుల్ వాజిద్, అందె శంకర్, ఆకు రాజేందర్, వంగల ప్రవీణ్, జె. బాపురావు, మ్యాకల తిరుపతి, సాదిక్, కళ్యాణ్, రామెల్లి సురేష్, ముజాహిద్ ముజ్జు, చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాల్సిందే

- ధరలు పెరగడంతో పేద,మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం
- శేరిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీశైలం గౌడ్



**ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) :** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై రూ. 3 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని శేరిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ళ శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తిరిగి ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ పై లీటరుకు మూడు రూపాయలు అదనంగా పెంచి, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్న రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు ఏమాత్రం పెంచబోమని ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాన నరేంద్రమోడీ మాట ఇచ్చారని, మరి ఇప్పుడు ఓట్ల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎన్నికల ముగిసి మూడు వారాలైనా కాకనే ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ పై అధిక ధరలు పెంచి దేశ ప్రజలను మోసగించడం తగదన్నారు. పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల నిత్యవసర సరుకులు కూడా పెరిగే అవకాశం ఉందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం వల్ల సామాన్య ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారని వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

# ఆధ్యాత్మికత భావం ! అధిక జ్యేష్ఠమాసం !!



**రాయికల్ మే 24 (నగర నిజం)** ఆధ్యాత్మికత భావం పెంపొందించేమాసం అధిక జ్యేష్ఠమాసమని జగిత్యాల జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మోతె ఉమాకాంత్ అన్నారు. అధిక జ్యేష్ఠ మాసము సందర్భంగా రాయికల్ పట్టణంలోని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజ లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,సకల శుభాలు కలిగించే ఈ పురుషోత్తమ మాసం లో పూజ ల నిర్వహణ సౌభాగ్యాలను చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొండపలకల రాజేందర్ శర్మ,మోత్కూరి శ్రీనివాస్ శర్మ, పురాణం రవీందర్,గుండు రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో కలకలం: పాక్ ఐఎస్ఐ మద్దతు ఉన్న ముఠాతో సంబంధాలు..

- యూపీ యువకుడి అరెస్ట్!
- ముబారక్ హోటల్‌లో పనిచేస్తూ దేశ వ్యతిరేక శక్తులతో లింకులు
- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అనుమానితులతో నిరంతర సంప్రదింపులు
- రెండు నకిలీ పిస్టల్స్, మొబైల్ స్వాధీనం చేసుకున్న పోలీసులు: మేడ్చల్ సీఐ సత్యనారాయణ



**మేడ్చల్, మే 24 (నగరం నిజం):** పాకిస్తాన్ ఐఎస్ఐ ( ఐఎస్ఐ) మద్దతు ఉన్న ముఠాతో సంబంధాలు పెంచుకునేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ సీఐ సత్యనారాయణ అధికారికంగా వెల్లడించారు.

### హోటల్ కార్మికుడి వెనుక దేశ వ్యతిరేక లింకులు:

పోలీసుల విచారణలో తేలిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన జయీద్ ఖాన్ అనే వ్యక్తి ప్రస్తుతం మేడ్చల్‌లోని 'ముబారక్ హోటల్'లో పనిచేస్తున్నాడు. ఇతడు ఇన్‌స్టాగ్రామ్ సోషల్ మీడియా వేదికగా దేశ వ్యతిరేక ముఠాలకు చెందిన అనుమానితులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు కొనసాగించినట్లు విచారణలో ప్రాథమికంగా బయటపడింది.

### దేశ భద్రతకు ముప్పని తెలిసి కూడా..

దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోవడం దేశ భద్రతకు తీవ్ర ముప్పు అని తెలిసి కూడా, నిందితుడు వారితో అత్యంత సన్నిహితంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే వారి ద్వారా ఆయుధాలు సమకూర్చుకునేందుకు కూడా నిందితుడు గట్టి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం అందింది.

### కీలక ఆధారాలు, నకిలీ పిస్టల్స్ స్వాధీనం:

నమ్మదగిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు ఇలా ఉన్నాయి:మొబైల్ ఫోన్ డేటా: నిందితుడి మొబైల్ ఫోన్‌ను సీజ్ చేయగా, అందులో దేశ వ్యతిరేక ముఠాలతో జరిపిన ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, వాట్సాప్ చాట్లు, వాయిస్ కాల్స్ మరియు దానికి సంబంధించిన స్క్రీన్ షాట్లు ఉన్నట్లు సీఐ వెల్లడించారు.రెండు నకిలీ పిస్టల్స్: సాక్షుల సమక్షంలో నిందితుడి వద్ద ఉన్న రెండు నకిలీ పిస్టల్స్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘోర ఉదంతంపై కేసు నమోదు చేసి, దీని వెనుక ఇంకా ఎలాంటి నెట్‌వర్క్ ఉందనే కోణంలో దర్యాప్తును ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు మేడ్చల్ సీఐ సత్యనారాయణ,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



- 30 ఏళ్ల కలయిక.. అవధుల్లేని ఆనందం

**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం) :** ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. యాచారం మండల పరిధిలోని గున్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి 1995- 96 బ్యాచ్ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు బొంగులూర్ ఎక్స్ రోడ్డులో ఎస్ఆర్కే కన్వెషన్ హాల్లో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయిని ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరి ఏ కస్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి తీపీ గుర్తులను నెమరువేసుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత ఇలాంటి వేడుక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క రంగంలో సెటిల్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలుచుకుంటూ, స్వీయ చిత్రాలు తీసుకొని సందడిగా, సంతోషంగా ఆడి పాడారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయనీ ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను విధ్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు ప్రకాశ్, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, అనంత రెడ్డి, వెంకటమహాలక్ష్మి, పూర్వ విద్యార్థులు అచ్చన మల్లేశ్, రమేష్, రామకృష్ణ, రవి, శ్రీనివాస్, శశాంక్ రెడ్డి, అరవింద్ రెడ్డి, ప్రసన్న లక్ష్మి, భాగ్యలక్ష్మి, త్రిపుర, వసంత, శైలజ, చంద్రభాస్కర్ రెడ్డి, కృష్ణ, రాహుఫ్, పాల్గొన్నారు.

# వేడివేడి బిర్యానీలో గుమగుమలాడే దుర్వాసన






- **శంషాబాద్ లోని హోటల్ హైదరాబాద్ గ్రాండ్ లో ఘటన**
- **హోటల్ సిబ్బందిని నిలదీసిన కస్టమర్లు**
- **కస్టమర్లపై హోటల్ సిబ్బంది దురుసు ప్రవర్తన**
- **హోటల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని**

**జీహెచ్ఎంసీ అధికారులకు కస్టమర్ల విజ్ఞప్తి**

**రాజేంద్రనగర్ మే 24 (నగరనిజం ప్రతినిధి)** శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే దారిలో ఉన్న త్రీ స్టార్ హోటల్ హైదరాబాద్ గ్రాండ్ లో కస్టమర్లకు చేదు అనుభవం ఎదురయ్యింది. స్నేహితులతో కలిసి వేడివేడి దమ్ బిర్యాని తినడానికి వెళ్లిన ఓ యువకుడు బిర్యానీలో నుండి దుర్వాసన రావడంతో వాంతులు చేసుకున్నంత పనైంది. ఇదేమిటని సదరు కస్టమర్ హోటల్ సిబ్బందిని నిలదీస్తే.... తింటే తినండి, లేదా బయటకి వెళ్లిపోండి అంటూ దురసుగా సమాధానం ఇవ్వడంతో వారంతా అవాక్కయ్యారు. హైదరాబాద్ గ్రాండ్ హోటల్ సిబ్బంది పాచిపోయిన బిర్యానీని వేడి చేసి కస్టమర్లకు వడ్డిస్తున్నారని, అదేమిటని నిలదీసిన పాపానికి తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని కస్టమర్లు వాపోయారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ గ్రాండ్ హోటల్ సిబ్బందితోపాటు పాచిపోయిన నాణ్యత లేని బిర్యానీని కస్టమర్లకు వడ్డిస్తున్న హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ అనే బాధిత కస్టమర్ శంషాబాద్ జీహెచ్ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే.... బాధిత కస్టమర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.... ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తోటి స్నేహితులతో కలిసి బిర్యానీ తినడానికి గాను శ్రీనివాస్ అనే యువకుడు ఆదివారం నాడు శంషాబాద్ విమానాశ్రయం రోడ్డు మార్గంలో గల హోటల్ హైదరాబాద్ గ్రాండ్ కు వెళ్లాడు. ఈ మేరకు స్నేహితులంతా కలిసి మటన్ బిర్యానీ ఆర్డర్ చేశారు. దీంతో హోటల్ సిబ్బంది పది నిమిషాల్లో వేడివేడి మటన్ బిర్యానీని తెచ్చి వడ్డించారు. అయితే వేడివేడిగా గుమగుమలాడుతున్న బిర్యానీలో నుండి దుర్వాసన రావడంతో శ్రీనివాస్ హోటల్ సిబ్బందిని నిలదీశారు. దీంతో అక్కడికి చేరుకున్న హోటల్ మేనేజర్ తో పాటు సిబ్బంది తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని బాధిత కస్టమర్ శ్రీనివాస్ మీడియాకు వివరించారు. ఈ విషయంపై తాము సిబ్బందిని నిలదీస్తే మీ ఇష్టం ఉంటే తినండి లేకుంటే బయటికి వెళ్లిపోండి అంటూ తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో పాచిపోయిన, నాణ్యత లేని ఆహారాన్ని వడ్డిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న హైదరాబాద్ గ్రాండ్ హోటల్ సిబ్బందితోపాటు హోటల్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని బాధితులు శంషాబాద్ జీహెచ్ఎంసీ అధికారులను డిమాండ్ చేశారు.



# మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమ నిర్మాణం

- **టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?**
- **అక్రమ నిర్మాణాలపై చర్యలు లేకుండా, నిర్మాణం పూర్తైన వెంటనే 100% ట్యాక్స్‌తో ఇంటి నంబర్లు మంజూరు చేస్తున్న మున్సిపల్ మేనేజర్**



**మేడ్చల్, మే 24 (నగరం నిజం):** ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే భారీ నిర్మాణ పనులు జరుగుతున్నా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉన్న పరిస్థితి కొనసాగుతోంది.ప్రధాన రహదారి పక్కనే అనుమతులు లేకుండా నిర్మాణాలు స్పష్టంగా కొనసాగుతున్నప్పటికీ, వాటికి అవసరమైన అనుమతులు ఉన్నాయా..? నిబంధనల ప్రకారం ఫీజులు చెల్లించారా..? అనే విషయాలపై అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం లేకపోవడం గమనార్హం. ఈ కారణంగా ప్రభుత్వ ఖజానాకు మరియు మున్సిపల్ ఆదాయానికి నష్టం జరుగుతున్న పరిస్థితి ఏర్పడింది.ఇక ముఖ్యమైన అంశంగా, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రారంభ దశలోనే నిర్మాణాలను అడ్డుకోకపోవడం వల్ల, నిర్మాణాలు పూర్తయిన తర్వాతే చర్యలు తీసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. నిర్మాణం పూర్తైన అనంతరం అదే భవనాలకు మున్సిపల్ మేనేజర్ స్థాయిలో 100 శాతం ట్యాక్స్ విధించి ఇంటి నంబర్లు మంజూరు చేస్తున్న విధానం కొనసాగుతున్నట్లు స్థానికంగా సమాచారం ఉంది. ఈ ప్రక్రియ అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా మార్గం సుగమం చేస్తున్నట్లుగా మారుతోంది.గతంలో కూడా ఇదే విధంగా అనుమతులు లేకుండా ప్రారంభమైన నిర్మాణాలు పూర్తయ్యే వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, తర్వాత జరిమానాలు వసూలు చేసి ఇంటి నంబర్లు మంజూరు చేసిన ఉదాహరణలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విధానం ఇప్పుడు వ్యవస్థలో సాధారణ ప్రక్రియగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం కారణంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అలాగే మున్సిపల్ మేనేజర్ విధానంతో నిర్మాణం పూర్తైన తర్వాతే 100% ట్యాక్స్‌తో ఇంటి నంబర్లు మంజూరు చేయడం ద్వారా అక్రమ నిర్మాణాలకు అధికారిక గుర్తింపు లభిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పరిశ్రమల వాహనాలతో ప్రజలకు నరకయాతన






- **డబిల్పూర్ -నూతన్‌కల్ రహదారిపై భారీ వాహనాల అక్రమ నిలుపుదల**

**మేడ్చల్, మే 24 (నగర నిజం):** ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని డబిల్పూర్ నుండి నూతన్‌కల్ వెళ్లే ప్రధాన రహదారి పలు పరిశ్రమలకు చెందిన భారీ వాహనాల అడ్డాగా మారింది. పరిశ్రమల నిర్వాహకులు ఎలాంటి నియమాలు పట్టించుకోకుండా ట్రక్కులు, లోడింగ్ వాహనాలను రోడ్లపైనే గంటల తరబడి నిలిపివేస్తుండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఇరుకుగా ఉన్న ఈ రహదారిపై భారీ వాహనాలను వరుసగా నిలిపివేయడం వల్ల రెండు వాహనాలు ఎదురెదురుగా వెళ్లడమే కష్టంగా మారింది. ముఖ్యంగా సాయంత్రం, రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రయాణించాల్సి వస్తోందని చెబుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ప్రతిరోజూ ఈ రహదారిపైనే ప్రయాణించాల్సి వస్తుండగా పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణిపై ప్రజలు మండిపడుతున్నారు. తమకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకోకుండా ప్రజా రహదారినే పార్కింగ్ యార్డుగా మార్చుకోవడం దారుణమని విమర్శిస్తున్నారు.భారీ వాహనాల నిలుపుదల కారణంగా ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై అక్రమంగా నిలిపే భారీ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్

- **హరీష్‌రావు కుమారుడికి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు**



**నగర నిజం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు, మే 24:** విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా హరీష్‌రావు కుమారుడు ఆర్చిష్మాన్ ప్రముఖ విశ్వవిద్యాలయంలో వ్యాపార నిర్వహణలో ఉన్నత విద్య పూర్తిచేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు కూడా పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

- **వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
- **స్వామివారికి మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు**



**ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) :** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ఆదివారం జరిగిన వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాల్లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం, ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భక్తులతో కలిసి స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా వర్ధిల్లాలని వేణుగోపాలస్వామిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి తెలిపారు. సంస్కృతి సంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టపీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఆలయాల పునరుద్ధరణకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోషిక ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు కొంతం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు




**వరంగల్ మే 24 :** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 61 సంవత్సర జన్మదిన కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుఎర్రబెల్లి స్వర్ణ అనంతరం నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు తొలిసారిగా వరంగల్ విచ్చేస్తున్న సందర్భంగా మడికొండలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి , నల్గొండ రమేష్, గుండేటి నరేందర్, కరాటే ప్రభాకర్ , బసవరాజ్ శ్రీమాన్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ , దూపత్ సంపత్ ,జన్ను రవి, గోరంటల రాజు తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## రామయ్యపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తూముకుంట నర్సారెడ్డి

- మనోహరాబాద్ మండలంలో భక్తిశ్రద్ధలతో దేవాలయ దర్శనం.. సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట గౌడ్ ప్రజాప్రతినిధులు, నాయకుల పాల్గొనడం.



**మెదక్ బ్యూరో :నగర నిజం :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని రామయ్యపల్లి గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తూముకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి , వైస్ చైర్మన్ మామిళ్ళ కృష్ణ, బీసీ సంఘం మరియు గౌడ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ శివ గౌడ్ పాల్గొన్నారు.అలాగే సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట గౌడ్, కూచారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ నరసింహ గౌడ్, రామయ్యపల్లి సర్పంచ్ జే సత్యనారాయణ, రామయపల్లి ఉప సర్పంచ్ డి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పండుగాడు, మాజీ వార్డ్ మెంబర్ వి బాబు గౌడ్, యావపూర్ సర్పంచ్ స్వామి, కాంగ్రెస్ నాయకులు పురం రవి, నాగేష్, బొడ్డు వేణు, మాజీ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ సర్పంచ్ రాము, వి రాజు గౌడ్ తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## గజ్వేల్‌లో ఘనంగా మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న తుంకుంట నర్సారెడ్డి, ఆంక్ష రెడ్డి
- కాంగ్రెస్ నాయకుల సమక్షంలో సేవా కార్యక్రమాలు



**మెదక్ బ్యూరో । నగర నిజం:** తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా గజ్వేల్‌లో నిర్వహించిన వేడుకల్లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూముకుంట ఆక్ష రెడ్డి కూడా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పలువురు నాయకులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలపై చేస్తున్న ప్యాకేజ్ మరియు ఫుడ్ డెలివరీలను తక్షణమే రద్దు చేయాలి

- గవర్నర్ లేఖ రాసిన తెలుగు రాష్ట్రాల యువ నాయకులు

### దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపు రెడ్డి సాయిబాబా



**హైద్రాబాద్ మే 24 :** ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాపిడో, ఉబర్, స్విగ్గి, జొమాటో, జెప్టో, జియో మార్ట్ మరియు సంబంధిత బైక్ డెలివరీలను గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో రద్దు చేయాలని రాష్ట్ర గవర్నర్ కు తెలుగు రాష్ట్రాల యువ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపు రెడ్డి సాయిబాబా విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. గత రెండు రోజులుగా ఎండ తీవ్రత 45 నుండి 50 డిగ్రీల వరకు ఎక్కువగా ఉంది. మన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా కుటుంబ నడవిక కోసం బైక్ మీద డెలివరీ లు చేస్తున్నారు. ఇంతటి ఎండలో డెలివరీలు చేస్తున్న వారికి ఎండ దెబ్బ తగిలి వాళ్ళ ప్రాణాల మీదకి రావచ్చు. వాళ్లకు వచ్చే 100-200 రూపాయల కోసం ఈ ఎండలో తిరిగి ప్రాణాలను పోగొట్టుకుంటారు. కావున కుటుంబ పోషణ కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా మనకి డెలివరీలు చేస్తున్న వారి ప్రాణాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రత తగ్గేవరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బైక్ మీద డెలివరీ లు రద్దు చేయాలని ఆయన ఆ లేఖ లో కోరారు. వారి నిత్యవసరాలు దృష్ట్యా ఈ సమయంలో కోల్పోయిన డబ్బులు ఎండ తీవ్రత తగ్గిన తరువాత వచ్చేలాగా ఆయా కంపెనీలకు ఉత్తర్వులు జారీ చేయగలరు.

# అభివృద్ధిలో ఆదర్శంగా ఇంద్రేశం మున్సిపాలిటీ





- రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి :

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నగర నిజం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు, మే 24:** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, రామేశ్వరంబండ, ఐనోలు, ఇంద్రేశం, బచుగూడెం వార్డులలో రూ.15 కోట్ల అంచనాతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గంతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ప్రజలు విశ్వాసంతో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చారని తెలిపారు. ప్రజల అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నూతన కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీలు, పార్కులు, రక్షిత మంచినీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులతో పాటు పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను వినియోగించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య నిరంతరం పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోల్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి, లావణ్య, పట్లోల లతారెడ్డి, పాశం ఊర్మిళారెడ్డి, రమేష్, చిమల్దారి రమేష్, పట్లోల్ల అంజలి రెడ్డి, అంబిలి, కోఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సుమతి, సల్మాన్ ఖాన్, నసీమ బేగం, మాజీ ప్రజాప్రతినిధులు శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామచందర్, నర్సింలు, జంగారెడ్డి, బండి శంకర్, అనిల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐకమత్యంతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన విశ్వబ్రాహ్మణులు

- రాయికల్‌లో ప్రథమ పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు.



రాయికల్ మే 24 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కేశవనగర్‌లో విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతలు ఇంటింటికి బోనాలు తీస్తూ డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.గత సంవత్సరం రాయికల్‌లో ప్రథమంగా పోచమ్మ తల్లి పునః విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన నేపథ్యంలో 11 నెలల తర్వాత మారుబోనం కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణ కులస్తులు ఐకమత్యంతో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య, ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవికిరణ్, గట్టుపల్లి నవీన్‌లతో పాటు భక్తులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషితోనే శంషాబాద్ రాళ్లగూడ రోడ్డు నిర్మాణం





- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు చెప్పిన మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్
- ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కొందరు రాజకీయ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని

### వెంకటేష్ ముదిరాజ్ విమర్శ

**రాజేంద్రనగర్, మే 24 (నగరనిజం ప్రతినిధి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి వల్లనే శంషాబాద్ - షాబాద్ రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని సిద్ధాంతి మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి చేస్తే కొందరు రాజకీయ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని వెంకటేష్ ముదిరాజ్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ మీదుగా షాబాద్ రోడ్డు విస్తరణతో పాటు రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంతగానో కృషి చేశారని మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆదివారంనాడు ఒక ప్రకటనలో చెప్పారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేయడంతో పాటు శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు విస్తరణలో సామాన్య ప్రజల ఇండ్లు, ఆస్తులు నష్టపోకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులకు సూచించారని ఆయన గుర్తు చేశారు. శంషాబాద్ - షాబాద్ రోడ్డు విస్తరణ నేపథ్యంలో సామాన్య ప్రజల ఆస్తులు నష్టపోకుండా తమకు న్యాయం చేయాలని తామంతా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. తమ విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజల ఆస్తులు కోల్పోకుండా రోడ్డు విస్తరణ చేపట్టడానికి కృషి చేస్తున్నారని చెప్పారు.ప్రజల ఆస్తులు నష్టపోకుండా రోడ్డు విస్తరణ చేయిస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన కృషి మరువలేనిదని వెంకటేష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. అయితే కొందరు రాజకీయ నాయకులు శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు నిర్మాణం విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని మేకల వెంకటేష్ ముదిరాజ్ విమర్శించారు. ప్రజల ఆస్తులు నష్టపోకుండా రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తాము రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ లోకం సమాయత్తం కావాలి

- పీఆర్సీని వెంటనే అమలు చేయాలి
- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్



**ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) :** పీఆర్సీ సాధించే విషయంలో జరగబోయే ఉద్యమంలో ఉపాధ్యాయ లోకాన్ని సమాయత్తం చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మన్నెగూడ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... 2023 నుండి రావాల్సిన వేతన సవరణ(పీఆర్సీ) ఆలస్యం కావడంతో ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కమిటీ రిపోర్టు తెప్పించుకుని పీఆర్సీఅమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ... 2003 డీఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో జనగణనలో ఉపాధ్యాయులకు కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నుండి నాయకులు సుధాకర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస రావు, పరమేష, రాజమణి, భార్గవి, జ్యోతి, గోవర్ధన్ రెడ్డి, బాలనర్సింహులు, పురుషోత్తం రెడ్డి, గణేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం



మేడిపల్లి :మే 24(నగర నిజం ) : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగిచర్ల ప్రాంతానికి చెందిన శ్రీమతి భూక్య తిరుమల ఔ/శీ బిక్షపతి నాయక్ వయస్సు: 38 సం. రాలు వృత్తి: గృహిణి అనే మహిళ తేదీ 21.05.2026 రాత్రి 21.15 గంటల సమయంలో అపోలో ఫార్మసీ, చెంగిచెర్ల కు మందులు కొనడానికి వచ్చి అక్కడి వద్ద నుండి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. వ్యాపార ఆర్థిక సమస్యల కారణంగా ఆమె ఇంటి నుండి వెళ్లి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. మహిళా వివరాలు తెలిసిన వారు మేడిపల్లి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని వారు కోరారు

## బొద్దింకల రథచక్రాల్

**కూకట్పల్లి, మే 24,(నగర నిజం ప్రతినిధి) :**

వస్తున్నాయ్ వస్తున్నాయ్
బొద్దింకల రథచక్రాల్
యేళ్ళకేండ్లుగా పేరుకుపోయిన
అవినీతి అంతానికి
నల్లదనం, నిరుద్యోగం
నల్లకోటు నీతిబాహ్యం
పచ్చరాతల శకునిగాళ్ళ
రాజకీయ కార్పోరేట్ల
చెదపట్టిన చెరలనుండి
స్వేచ్ఛను ప్రకటించే
కాక్రోచ్ లు సంఘటితమై
వస్తున్నాయ్.. వస్తున్నాయ్.
మనువాదం అసమానం
మనిషిమనుగడపై
మాంసపు ఖేదం
దరిద్ర దరిత్రి దావానంలా
నిత్యం రగిలే కాష్టంనార్పగ
వస్తున్నాయ్ వస్తున్నాయ్
కాక్రోచ్ రక్షక
రథచక్రాల్ వస్తున్నాయ్
వస్తున్నాయ్...
పదండి ముందుకు
పదండి దన్నుగ
ప్రగతి పధానికి
మార్గంచూపే
కాక్రోచ్ దండులో
కధం తొక్కుతూ కార్పోరేటుల
కుటిలత కూల్చే
కార్యదీక్షలో కరములు
కలుపుతూ..

**-కొండూరి. కోటిబాబు,**
**హైకోర్టు అడ్వకేట్**
**ఎస్ పిటియు,**
**హైదరాబాద్.**



## స్నేహమాధుర్యం

స్నేహమేరా జీవితానికి
వెలుగునిచ్చే వెన్నెల
స్నేహమేరా బ్రతుకు బాటలో నీడ
నిచ్చే మల్లెరా
స్నేహమేరా జీవితానికి
వెలుగునిచ్చే వెన్నెల
స్నేహమేరా బ్రతుకు బాటలో
నీడనిచ్చే మల్లెరా

నీడనిచ్చే మల్లె రా...

1. ఆటలల్లో అడుగులై పాటలల్లో
పదములై
ఆటలల్లో అడుగులై
పాటలల్లో పదములై
గుండె చెరువై
కుమిలేటప్పుడు చేరదీసి చెంత
నిలిచే

// స్నేహమేరా//
2. రామచిలుకల పలుకులై
జంటగెగిరే గువ్వలై
రామచిలుకల పలుకులై
జంటగెగిరే గువ్వలై
బోయవాని వలలొ చిక్కి
ఎగిరిపోయిన పావురాలై

//స్నేహమేరా//
3. పేదవాని స్నేహము పెరుగు
బువ్వ చందము
పేదవాని స్నేహము పెరుగు
బువ్వ చందము
కష్టజీవుల బంధము కలిసి
నడిచే మార్గము

//స్నేహమేరా//
4. కులము అడ్డు కాదురా ఏ
మతము ఎదురు రాదుర
కులము అడ్డు కాదురా ఏ
మతము ఎదురు రాదుర
కులము మతము లేనెలేదని
సాగిపోరా సోదరా

//స్నేహమేరా//

## నూతన "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్



కూకట్పల్లి మే 24,(నగర నిజం ప్రతినిధి) :శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లోని బొటానికల్ గార్డెన్ రోడ్ వద్ద ఆదివారం రోజు నూతనంగా ప్రారంభమైన శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" మరియు శుభమ్ గ్రాండ్ టేక్ ఏ వే అండ్ కేటరింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డా. యాళ్ళ వరప్రసాద్ , ఎం. వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఒకేచోట ఆతిథ్యం, విందు, వినోదం మరియు వేడుకల కోసం ఉత్తమమైన సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో ఈ వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయం. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో ముందుకు రావడం సమాజానికి, స్థానిక ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగకరం. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఈ సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. ఎప్పటిలాగే మా ఆశీస్సులు, ప్రోత్సాహం మరియు సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పోలెబోయిన గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఏడుగురుపై కేసులు నమోదు**

**వివరాలు వెల్లడించిన మహేశ్వరం ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్ రావు**



మహేశ్వరం మే 24, (నగరనిజం) :మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు మరోసారి మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఉక్కుపాదం మోపారు. కందుకూరు పోలీసులతో కలిసి కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు మహేశ్వరం ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనం నడిపితే తమ ప్రాణాలతో పాటు, రోడ్డుపై వెళ్లే అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుంది. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని. చట్టం ముందు ఎవరికీ మినహాయింపు లేదంటూ ఘాటుగా హెచ్చరించారు. ఒకవేళ వాహనంలో ప్రయాణిస్తున్న వారిలో ఎవరైనా మద్యం సేవించకుండా ఉంటే వారితోనే డ్రైవింగ్ చేయించాలని, లేదంటే క్యాబ్ లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు. రోడ్డు భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని, ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్పై మరింత కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో పోలీసులు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక తనిఖీలు మందుబాబులకు గట్టి హెచ్చరికగా మారాయి. మద్యం మత్తులో వాహనం నడిపితే కేసులతో పాటు కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కందుకూరు సీఐ వెంకటేశ్వర్లు సైతం తన సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.



# మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**20 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా వారోత్సవాలు**

**అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు**




రంగారెడ్డి ప్రతినిధి, మే 24 ( నగరనిజం ) : ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పోషకాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, థీమ్ నోడల్ అధికారులు, తహసిల్దార్ లు , ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారత, అంగన్వాడీ సేవల బలోపేతం, మహిళల భద్రత, బాలికల అభివృద్ధి, వృద్ధ మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

25 మే 2026:
గ్రామ, మండల స్థాయిలో మహిళా సంఘాల కోసం నిర్మించనున్న మీా భవనాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అదే రోజు పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవాలు, కొత్త భవనాలకు శంకుస్థాపనలు చేపట్టాలని సూచించారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలతో ప్రదర్శనలు, వంటల పోటీలు నిర్వహించి పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

26 మే 2026:
మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు కల్పించే లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు "బాల్య వివాహ రహిత తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక ప్రచారం, హెల్ప్లైన్ నంబర్లు 181, 1098 ప్రచారం, గ్రామ పంచాయతీ తీర్మానాల ప్రదర్శన చేపట్టాలని ఆదేశించారు.

27 మే 2026:
మహిళా సంఘాల ఆదాయ వనరుల పెంపు కోసం సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. మండల సమాఖ్యలు, ఏరియా లెవల్ ఫెడరేషన్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించి వివిధ పథకాల పురోగతిని సమీక్షించాలని సూచించారు. అలాగే ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రతకు సంబంధించిన చట్టంపై అవగాహన సదస్సులు, అంతర్గత కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు, పోర్టల్పై అవగాహన కల్పించాలని తెలిపారు.

29 మే 2026:
మహిళా సంఘాలకు రుణమేళాలు, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, పౌల్ట్రీ యూనిట్లు, వ్యవసాయ మరియు స్వయం ఉపాధి పథకాల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. మిగిలిన అర్హ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, బాలికలను సంఘాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధ మహిళా సంఘాలతో పరస్పర సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

30 మే 2026:
ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యత సాధించిన మహిళలను సన్మానించనున్నారు. స్నేహా బాలికల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా పిల్లల నమోదు, యూనిఫామ్ల పంపిణీ, విద్యారంభ ధృవపత్రాల జారీ, అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది అన్ని కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం గా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, పిడి డిఆర్డిఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు, థీమ్ నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




రంగారెడ్డి ప్రతినిధి, మే 24 ( నగరనిజం ) : రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము,జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, సిపిఓ సౌమ్య, పిడి మెప్మా వెంకట నారాయణ, డీఎంహెచ్ఓ స్వర్ణ కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 65 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి

**పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం.**
**ముమ్మరంగా ధాన్యం కొనుగోలు.**
**ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది..**
**ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నాం..**
**10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి..**
**50134. రైతుల నుండి.ఇప్పటి వరకు 2,41,574.680 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..**
**ఇప్పటివరకు 34,460 రైతులకు. రూ.379.47 కోట్లు జమ..**
**ధాన్యం నిలువ చేసేందుకు 10 ఇంటర్మీడియట్ గోడౌన్లు ఏర్పాటు**
**వెంట వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..**
**రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి..**
**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




మెదక్ బ్యూరో: నగర నిజం :ఇప్పటివరకు జిల్లాలో సుమారు 65 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందనీ, మిగిలిన కొనుగోళ్లను కూడా వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 65 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 50134. రైతుల నుండి.ఇప్పటి వరకు 2,41,574.680 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.. చేసినట్టు వెల్లడించారు.34,460 రైతులకు. రూ.379.47 కోట్లు జమ.. చేసినట్లు తెలిపారు. మిగతా అమౌంటు ఒకటి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత నాలుగు రోజుల్లోనే 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని తెలిపారు. జిల్లాలో 10 ఇంటర్మీడియట్ గోడౌన్లు ఏర్పాటు చేసి ధాన్యం నిలువ చేసే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు . తద్వారా. కొనుగోలు వేగం పుంజుకుందని తెలిపారుకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు.మరో 10 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోజువారీ లక్ష్యాల వారీగా మిగిలిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిగిలిన ప్రక్రియను మరో 10 రోజుల్లో విజయ వంతంగా పూర్తి చేయడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని జిల్లా యంత్రాంగం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## తూప్రాన్ పెద్దమ్మ తల్లి ఆలయంలో తుంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

**కాంగ్రెస్ నాయకులకు ఘన స్వాగతం.. శాలువాలతో సన్మానం**
**భారీగా పాల్గొన్న భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్ పట్టణంలోని క్రిందివాడగట్టు పెద్దమ్మ తల్లి అమ్మవారిని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మామిళ్ల కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మామిళ్ళ కృష్ణ జ్యోతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కీర్తన విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

## పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి**
**రైతుల ఖాతాల్లో గంటల వ్యవధిలోనే ధాన్యం చెల్లింపులు**
**మే చివరి నాటికి 100 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**
**ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెదక్ జిల్లా అధికారులు**




మెదక్ బ్యూరో: నగర నిజం: జిల్లా, మే 24: మల్లు భట్టి విక్రమార్క గ్రామాల్లో పంట అవశేషాల దహనంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్నిప్రమాదాల ప్రమాదం కూడా అధికమవుతుందని తెలిపారు.ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు , పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మెదక్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ , జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు సహా అధికారులు హాజరయ్యారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని అభినందించారు. భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ కొనుగోళ్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.గత ప్రభుత్వాల కాలంలో రైతులు ధాన్యం చెల్లింపుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ అవుతున్నాయని తెలిపారు.పంట అవశేషాల దహనాన్ని అరికట్టేందుకు ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాల తర్వాత కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి 100 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద్, డీఎస్పీలు, రైస్ మిల్లుల యజమానులు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ' ఘనంగా ఎండీ షేక్ అక్బర్ జన్మదిన వేడుకలు '



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : గూగీ ప్రాపర్టీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ షేక్ అక్బర్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు నాయకులు, అభిమానులు, స్నేహితులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన యొక్క అభిమానులు, స్నేహితులు ఎండీ షేక్ అక్బర్ యొక్క జన్మదిన వేడుకలు యాచారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్నేహితులు, అభిమానులు మాట్లాడుతూ... ఎండీ షేక్ అక్బర్ ఆయుష్,ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. అక్బర్ రియల్ ఎస్టేట్ రంగంలో మరింతగా ఎదగాలని, తన వ్యాపారం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నీతి, నిజాయితీగా పనిచేసే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. అక్బర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు స్నేహితులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో అక్బర్ ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో స్నేహితులు యాచారం శ్రీకాంత్, గండి కోట శ్రీశైలం, ఎండీ యూనస్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**బైకును ఢీ కొట్టిన లారీ**
**భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు**
**కూతుర్ని చూసేందుకు వెళుతూ తిరిగిరాని లోకాలకు...**
**మృతురాలు మధుబన్ కాలనీకి చెందిన గూడ స్వప్న గా గుర్తించిన పోలీసులు**






రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందగా ఆమె భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలు రాజేంద్రనగర్ పరిధిలోని మధుబన్ కాలనీకి చెందిన గూడ స్వప్నగా పోలీసులు గుర్తించారు. షాద్నగర్ లో ఉన్న కూతుర్ని చూడడానికి వెళ్తూ భార్యాభర్తలు ఇద్దరు ఈ రోడ్డు ప్రమాదానికి గురైనట్లు శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన పాలమాకుల్ వద్ద ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది.సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్ పరిధిలోని మధుబన్ కాలనీ కాటేదాన్ ప్రాంతానికి చెందిన గూడ స్వప్న రాజు దంపతులు షాద్నగర్ లో ఉన్న తమ కూతురిని చూడడానికి గాను ఆదివారం సాయంత్రం బైకు (టీఎస్ 07, ఎఫ్ డబ్ల్యూ 2713) పై బయలుదేరారు. అయితే శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ వద్దకు చేరుకోగానే వెనకాలే వేగంగా దూసుకొచ్చిన లారీ (ఆర్ జె 32,జీఇ 4605) అదుపుతప్పి వీరి బైకు ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ స్వప్న తలపై నుండి దూసుకెల్లడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె భర్త రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ పోలీసులు.... స్వప్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ స్వప్న భర్త రాజును శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం రాజు ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. కూతుర్ని చూడడానికి వెళుతూ తల్లి తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోగా.... తండ్రి తీవ్ర గాయాలతో ఆసుపత్రి మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తూప్రాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం




మెదక్, 24 మే (నగర నిజం) :తూప్రాన్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించారు. చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు టిటిసి పూర్తి చేసిన ఒక ఉపాధ్యాయురాలితో పాటు ఒక ఆయాను నియమించారు. ఉపాధ్యాయురాలికి నెలకు రూ.8 వేల వేతనం, ఆయాకు రూ.6 వేల వేతనం ప్రభుత్వం అందిస్తోంది.పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తున్నారు. ఆట పాటల ద్వారా చిన్నారులకు ఆనందభరితమైన బోధన అందిస్తూ ప్రతిరోజు హోంవర్క్ కూడా ఇస్తున్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తూప్రాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ శిక్షణ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన, ఆంగ్ల విద్య, ప్రతి తరగతికి ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.అలాగే ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి చదువును పర్యవేక్షిస్తున్నారు.ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల యూనిఫాంలు, పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావ అందజేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయండి.



**కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.**

కూకట్పల్లి మే 24,(నగర నిజం ప్రతినిధి) :కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు పార్టీ సభ్యత్వం చేపట్టేందుకు ప్రతి నియోజకవర్గం లో జరుగుతున్న కార్యకర్తల సమావేశలలో భాగంగా మే 25 సోమవారం రోజు ఉదయం 9 గంటలకు యన్. కె. యన్.ఆర్ గార్డెన్ లో జరుగు బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశానికి అతిథిలుగా ఎమ్మెల్సీ లు కె. నవీన్ కుమార్, సంబిపూర్ రాజులు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.కావున నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు,యువ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనగలరని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

# కూకట్పల్లిలో మే 27న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**ఏర్పాట్లను పరిశీలించినటీపీసీసీ ఉపాధ్యక్షుడు,కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్.**



కూకట్పల్లి మే 24,(నగర నిజం ప్రతినిధి) :మే నెల 27 మంగళవారం రోజు ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన కూకట్పల్లి నియోజకవర్గంలో జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి రాకను పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను ఆదివారం రోజు పర్యవేక్షించారు. కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించడం జరిగింది. ఈ ఇండ్లకు సంబంధించిన పత్రాలను అధికారికంగా మంత్రి చేతుల మీదుగా ఆరోజు అందజేయడం జరుగుతుంది. దీంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు రమేష్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు .మంత్రి రాక సందర్భంగా ఆయన్ను ఘనంగా రిసీవ్ చేసుకోవాలని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద స్టేజి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రమేష్ పేర్కొన్నారు. దీనికోసం శ్రీ హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నాయకులు డివిజన్ మరియు బ్లాక్ అధ్యక్షులతో కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**చైతన్య నగర్ రూపురేఖలు మార్చుతానన్న కిషన్ రెడ్డి హామీ ఎక్కడ..?**
**బీజేపీ (కేంద్రం) 50 లక్షల మెట్రిక్ టన్నులు కాదు, ఎక్కువ శాతం కొనుగోలు చేయాలి**
**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24:చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం అని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి, బెన్నూర్, యాలాల మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం యాలాల్ మండల కేంద్రంలో మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ చేయని విధంగా వరి కొనుగోలు చేస్తున్నామని అన్నారు.అధికారులు రైతులతో, మిలర్లతో సమన్వయం చేసుకొని కొనుగోలు చేయాలని ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంలో రూ.45 వేల కోట్లు వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు అందించడం జరిగిందనీ..గన్ని బ్యాగులు (సంచులు) అందుబాటులో ఉన్నాయి. లేని దగ్గర తెప్పిస్తున్నామని తెలిపారు.తడిసిన ధాన్యంను కూడా కొనుగోలు చేస్తాం. గోదాంలను కూడా అలెర్ట్ చేస్తున్నామన్నారు.72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని చెప్పారు. సోమవారం బీజేపీ నాయకత్వం అంతా తాండూరు వస్తున్నారని తెలిసింది. వారికి స్వాగతమని.. బీజేపీ (కేంద్రం) 50 లక్షల మెట్రిక్ టన్నులు కాదు, ఎక్కువ శాతం కొనుగోలు చేయాలన్నారు.మా రైతులను చూసి, కేంద్రం లేవి బియ్యాన్ని తీసుకోవాలని..గతంలో చైతన్య నగర్ వచ్చిన కిషన్ రెడ్డి, గ్రామ రూపురేఖలు మార్చుతా అన్నారని.. ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆ గ్రామానికి ఏమి చేశారు అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలంలోని జుంటుపల్లి, బెన్నూర్, యాలాల్ తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో"వరి ధాన్యం కొనుగోలు" కేంద్రాలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరిశీలించారు.అనంతరం యాలాల్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...యాలాల మండలంలోని పలు వరి కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.దేశంలో ఎక్కడ చేయని విధంగా మన తాండూర్ నియోజకవర్గంలో వరి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నాము.వరి కొనుగోలు ప్రక్రియలో అధికారులు రైతులతో, మిలర్లతో సమన్వయం చేసుకొని కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంలో రూ.45 వేల కోట్లు వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు అందించడం జరిగింది.
గన్ని బ్యాగులు (సంచులు) అందుబాటులో ఉన్నాయి. లేని దగ్గర త్వరలో అందుబాటులో ఉంటాయని అన్నారు.వర్షానికి తడిసిన వరి ధాన్యంను కూడా కొనుగోలు చేస్తాం. అలాగే గోదాంలను కూడా అలెర్ట్ చేస్తున్నాం.ప్రతి వ్యవసాయ రైతు ఖాతాలలో 72 గంటల్లో డబ్బులు వేస్తున్నాము.అలాగే సోమవారం రోజు బీజేపీ నాయకత్వం ఎమ్మెల్యేలు, ఎంపీలు, అందరూ తాండూరు వస్తున్నారని తెలిసింది. వారికి సాదరంగా స్వాగతం పలుకుతున్నాము. బీజేపీ (కేంద్రం) ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నులు కాదు, ఎక్కువ శాతం కొనుగోలు చేయాలి.మా రైతులను చూసి, కేంద్ర ప్రభుత్వం లేవి బియ్యాన్ని తీసుకోవాలి.గతంలో పెద్దమ్మూరు మండల్ చైతన్య నగర్ వచ్చిన కిషన్ రెడ్డి, గ్రామ రూపురేఖలు మార్చుతా అన్నాడు.
మరి ఆ గ్రామానికి ఏమి చేశారు అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.రైతుల పక్షాన ఉన్న అధికారులకు ధన్యవాదాలు. మనమందరం కూడా వారి పక్షాన నిలబడదాం.ఈ కార్యక్రమంలోతాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, యాలాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్, సురేందర్ రెడ్డి, యాలాల సర్పంచ్ శివయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగేష్, అక్బర్ బాబా, హనుమంతు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 2 బీహెచ్కే 20 బ్లాక్ ప్రెసిడెంట్గా శోభా శంకర్ ఎన్నిక



నగర నిజం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్, మే 24:కొల్లూరు 2 బీహెచ్కే 20 బ్లాక్ పాలకవర్గ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించబడాయి. మొత్తం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకోగా, ప్రెసిడెంట్గా శోభా శంకర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షురాలిగా ఆర్. సుజాత ఎన్నిక కాగా, సభ్యులుగా ఎస్. సుధా, ఎం. శోభారాణి, జి. శోభ, పి. ఇంద్ర, షమీం బేగం, జైనాబి, డి. ఉమా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు 20 బ్లాక్ నివాసితులు, సభ్యులు అభినందనలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# రాయికల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు





రాయికల్ మే 24 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ బోనాలతో డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల ఊరేగింపు రాయికల్ ప్రధాన వీధుల గుండా సాగగా భక్తులతో ప్రాంతం కళకళలాడింది. గౌడ సంఘం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవరకద్రలో ఇంధన పొదుపుపై సిరి పౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన

**వాహనాల వాడకం తగ్గించి ఇంధనాన్ని పొదుపు చేయాలి**
**ప్రజలకు అవగాహన కల్పించిన సిరి ఫౌండేషన్ సభ్యులు**



మే 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించిన హిందూ సమ్మేళనం ను శనివారం రాత్రి నిర్వహించారు.ఈ సమ్మేళనం కు వచ్చిన ప్రజలకు ఇంధన పొదుపు-పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజలకు అవగాహన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్య విషయాలను వివరించారు.అవసరమైతేనే వాహనం వాడాలని,వాహనాల వాడకాన్ని తగ్గించి, అవసరమైనప్పుడే ఇంధనాన్ని ఉపయోగించాలి.తక్కువ దూర ప్రయాణాలకు నడక లేదా సైకిళ్లను ఉపయోగించడం ద్వారా ఇంధనం పొదుపుతో పాటు శారీరకంగా మానసికంగా ఉంటారని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం సిరి ఫౌండేషన్ ఫౌండర్స్ విజయ్ జంగు,ప్రవీణ్ బాదం,సంస్థ సలహాదారులు నందురాఘవేంద్ర, కోటేశ్వర్ ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్నికైన కౌన్సిలర్లకే చోటు కల్పించి, ప్రాధాన్యత ఇవ్వాలి

**ఏడవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్**




నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24 :వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అధికారిక సమావేశంలో ఎన్నికైన కౌన్సిలర్లకు తగిన గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏడవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ అన్నారు. కాగా, ప్రజల ఓట్లతో గెలిచిన మహిళా కౌన్సిలర్ల స్థానంలో వారి వారి భర్తలను స్టేజ్పై కూర్చోబెట్టడం సరైన విధానం కాదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధుల హక్కులు, గౌరవం కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇకనైనా.., అధికారిక కార్యక్రమాల్లో ఎన్నికైన కౌన్సిలర్లకే చోటు కల్పించి, ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# యాలాల్లో కురిసిన వర్షం

**ఈదురు గాలులతో రోడ్డుపై విరిగి పడిన చెట్లు, గాలికి లేచి పడిన డబ్బా రేకులు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24:వికారాబాద్ జిల్లా యాలాల్ లో కురిసిన వర్షం, ఈదురు గాలులతో రోడ్డుపై చెట్లు పడిపోయాయి. అదేవిదంగా..వీచిన ఈదురు గాలులకు డబ్బా రేకులు పడి పోయాయి. ఆదివారం కురిసిన వర్షం, గాలులతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో ఎండల తీవ్రత, ఉక్కపోతతో ప్రజలకు కొంతమేర ఉపశమనం లభించింది.

# "మీ సురక్ష" కార్యక్రమంలో ప్రజలకు భద్రతపై అవగాహన

**చైతన్యపురి సీఐ సైదులు ఆధ్వర్యంలో కాలనీ సభ్యులతో సమావేశం**




ఎల్బీనగర్, మే 24 (నగర నిజం): చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్ మరియు ద్వారకాపురం కాలనీ సభ్యులతో కలిసి "మీ సురక్ష" పేరుతో నిర్వహించిన అవగాహన కార్యక్రమం స్థానికంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఐ సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల భద్రత, కాలనీల్లో అప్రమత్తత, సీసీ కెమెరాల ప్రాధాన్యత, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయడం వంటి అంశాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. స్థానికులు పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా ఉంటుందని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ ప్రభాకర్, భవాని నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ప్రసాద్‌తో పాటు సంతోష్, సత్యనారాయణ, చిన్నారి, శ్రవణ్, రాఘవ రెడ్డి, చిన్న, నరేష్, సాయి ప్రశాంత్, నవీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ గడ్డిఅన్నారంలో సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టి

**మార్నింగ్ వాక్‌లో స్థానికులతో ముచ్చటించి సమస్యల పరిశీలన**



ఎల్బీనగర్, మే 24 (నగర నిజం) ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వరదనీటి సమస్యల పరిష్కారం కోసం అదనపు బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని, ఇప్పటికే నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ల మరమ్మతు పనులను రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని స్థానికులు కోరారు. అదేవిధంగా దెబ్బతిన్న రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు నిర్మించాలని, కాలనీలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బాక్స్ డ్రైన్ల నిర్మాణానికి సుమారు రూ.22 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులను మళ్లీ మంజూరు చేయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అసంపూర్తిగా ఉన్న బాక్స్ డ్రైన్ల పనులను అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేయిస్తామని చెప్పారు. కొత్త రోడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యాదగిరి, కార్యవర్గ సభ్యులు అర్జున్ రావు, బీఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్, బిచేనేపల్లి వెంకటేశ్వర రావు, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, శ్రీశైలం యాదవ్, గండి సన్నీ యాదవ్, ప్రదీప్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సత్తూరి పుష్పనీలా గౌడ్‌కు "భారత్ సేవా విభీషణ్ అవార్డు-2026" ప్రదానం



ఎల్బీనగర్, మే 24 (నగర నిజం): తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్' ఆధ్వర్యంలో అంతర్జాతీయ మదర్స్ డే మరియు గౌతమ బుద్ధ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి లో నిర్వహించిన ప్రత్యేక అవార్డు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నాగోల్ చెందిన సోషల్ ఆర్గనైజర్ సత్తూరి పుష్పనీలా గౌడ్ కు "భారత్ సేవా విభీషణ్ అవార్డు-2026"తో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ అవార్డును డాక్టర్ వి.ఆర్. శ్రీనివాస్ రాజ్, సరస్వతి జ్ఞాన దైవేజ్ఞ శర్మ, ఏసిపి జగన్, కేఎన్ఎల్ ప్రసాద్ మరియు 'తమిళ సినీ నటుడు కిరణ్ కుమార్' చేతుల మీదుగా అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న "సత్తూరి పుష్పనీలా గౌడ్" సేవలను కొనియాడుతూ అతిథులు అభినందనలు తెలిపారు. అవార్డు అందుకోవడం తనకు మరింత బాధ్యతను పెంచిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో అన్నదాన కార్యక్రమం





నాగోల్, 24 మే (నగర నిజం) : నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నాగోల్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు భోజన వసతి కల్పించారు. సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం సాదాసీదాగా, ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# రెనోవా హాస్పిటల్స్ అధినేత శ్రీధర్ పెద్దిరెడ్డికి ప్రతిష్టాత్మక విజనరీ లీడర్‌షిప్ ఇన్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం

**తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా పురస్కారం అందుకున్న రెనోవా హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ**



బంజారాహిల్స్/నగర నిజం : వైద్య రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన రెనోవా హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డికి మరో అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఘనంగా నిర్వహించిన జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026 వేడుకలో ఆయనకు ప్రతిష్టాత్మక విజనరీ లీడర్‌షిప్ ఇన్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డును అందజేశారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీధర్ పెద్దిరెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేసి అభినందించారు. ?శ్రీధర్ పెద్దిరెడ్డి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో రెనోవా హాస్పిటల్స్ వైద్య రంగంలో శరవేగంగా దూసుకుపోతోంది. ప్రస్తుతం ఈ నెట్‌వర్క్ 12 అధునాతన యూనిట్లు, 2,000 పడకల సామర్థ్యంతో విస్తరించి, రోగులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన మల్టీస్పెషాలిటీ సేవలను అందిస్తోంది. అత్యాధునిక సాంకేతికత – క్యాన్సర్ చికిత్సలో నూతన అధ్యాయం ?వైద్య రంగంలో సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకోవడంలో రెనోవా ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. శ్రీధర్ పెద్దిరెడ్డి నేతృత్వంలో క్యాన్సర్ బాధితులకు అత్యంత ఖచ్చితమైన, రోగి-కేంద్రిత చికిత్సను అందించడానికి ప్రపంచ స్థాయి సాంకేతికతలను ప్రవేశపెట్టారు. ?వీటి ద్వారా ప్రిసిషన్ అంకాలజీ, అడ్వాన్స్‌డ్ డయాగ్నోస్టిక్స్, కార్డియాక్ సైన్సెస్, న్యూరో సైన్సెస్, ఆర్థోపెడిక్స్, నెఫ్రాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ (ఉమెన్ అండ్ చైల్డ్ కేర్) వంటి విభాగాలలో అంతర్జాతీయ స్థాయి సేవలను అందుబాటులోకి తెచ్చారు. ?సేవా పథంలో శ్రీ ధరణి ఫౌండేషన్ వైద్య సేవలతోనే ఆగకుండా సామాజిక బాధ్యతలోనూ రెనోవా గ్రూప్ ముందుంది. శ్రీధర్ పెద్దిరెడ్డి స్థాపించిన శ్రీ ధరణి ఫౌండేషన్ ద్వారా గ్రామీణ విద్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు.?ఈ సందర్భంగా రెనోవా హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఈ పురస్కారం మా బాధ్యతను మరింత పెంచింది. గవర్నర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది. మేము కేవలం ఆసుపత్రులను నిర్మించడం లేదు, సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆశాజనకమైన, నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండే ఒక సరికొత్త ఆరోగ్య వ్యవస్థను సృష్టిస్తున్నామని అన్నారు. సాంకేతికత, మానవీయ విలువలు, తక్కువ ఖర్చుతో కూడిన వైద్యమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.

# హెచ్‌యంటి నగర్‌లో రూ.40 లక్షల సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన



ఉప్పల్, 24 మే (నగర నిజం) : హెచ్‌యంటి నగర్‌లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటికే రూ.70 లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు పూర్తికి చేరుకున్నాయని తెలిపారు. తాజాగా మరో రూ.40 లక్షల పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కాలనీలో ఇంకా కొత్తగా వేయాల్సిన రోడ్లు ఏమైనా ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. హెచ్‌యంటి నగర్ చెరువును ఖాళీ చేయించినందుకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విష్ణు డిజిటల్స్ 10వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే




ఉప్పల్, 24 మే (నగర నిజం) : ఉప్పల్ భాగ్యత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో నిర్వహించిన విష్ణు డిజిటల్స్ 10వ వార్షికోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, గత పదేళ్లుగా డిజిటల్ ప్రింటింగ్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విశ్వసనీయతను సంపాదించిన విష్ణు డిజిటల్స్ సంస్థ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ అధినేత మక్తాల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, తమ ప్రయాణానికి సహకరించిన ప్రతి కస్టమర్, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యే



ఉప్పల్, 24 మే (నగర నిజం) : హరిహర క్షేత్రం ఆవరణలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందజేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే భక్తులతో కలిసి ఆధ్యాత్మిక సేవల్లో పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలపై నిర్వాహకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.